శానిటేషన్ నిర్వహణలో ప్రజా భాగస్వామ్యం అవసరం



8లో..

జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
వరంగల్
హనుమకొండ | మహబూబాబాద్ | జయశంకర్ భూపాలపల్లి | ములుగు | జనగాం
ఆదివారం 5, జనవరి 2025 పేజీలు 10

# రోడ్డు భద్రత ప్రమాణాలపై విస్తృత ప్రచారం కల్పించాలి





హనుమకొండ జిల్లా ప్రతినిధి: జనవరి 04, ప్రజా జ్యోతి: రాష్ట్రంలో రోడ్డు ప్రమాదాలను నియంత్రించేందుకు పటిష్ట చర్యలు తీసుకోవాలని, ప్రతి ఒక్కరికి రోడ్డు భద్రత ప్రమాణాలపై అవగాహన కల్పించేలా రోడ్డు భద్రత వారోత్సవాలను విజయవంతంగా నిర్వహించాలని రాష్ట్ర బీసీ, రవాణా శాఖ మంత్రి వర్యులు పొన్నం ప్రభాకర్ అన్నారు.

2 లో..

జిల్లా హెడ్ క్వార్టర్‌లో పిల్లలచే రొడ్డు భద్రతా ప్రమాణాల పై భారీ ర్యాలీ

గురుకులాలో పిల్లలకు అందించే ఆహార నాణ్యత పై తనిఖీలు నిర్వహించాలి

మంత్రి పొన్నం ప్రభాకర్





కమ్ముకుంటున్న మంచు
మంచు ప్రభావంతో రాకపోకలకు ఇబ్బంది
మళ్లీ పెరిగిన చలి
పడిపోయిన పగటి ఉష్ణోగ్రతలు
జాగ్రత్తలు తీసుకుంటున్న జనం

# వణికిస్తున్న చలి

10 లో..

హనుమకొండ జిల్లా ప్రతినిధి: జనవరి 04, ప్రజా జ్యోతి ఒకవైపు చలి మరోవైపు మంచు జనజీవనాన్ని అతలాకుతలం చేస్తుంది. గత రెండు మూడు రోజులుగా చలి తీవ్రత పెరిగింది. దీనికి తోడు మంచు కమ్ముకుంటుంది. దీంతో రాకపోకలకు ఇబ్బందిగా మారింది.



# రోడ్డు భద్రత ప్రమాణాలపై విస్తృత ప్రచారం కల్పించాలి







మొదటి పేజీ తరువాయి

శనివారం రాష్ట్ర బీసీ, రవాణా శాఖ మంత్రి వర్యులు పొన్నం ప్రభాకర్ హైదరాబాద్ నుంచి రోడ్లు భవనాల శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ వికాస్ రాజ్ తో కలిసి రోడ్డు భద్రత వారోత్సవాల నిర్వహణ పై జిల్లా కలెక్టర్లు, ఎస్పీ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ, గతంలో కేంద్ర ప్రభుత్వం రోడ్డు భద్రత వారోత్సవాలు నిర్వహించేదని, దీని ప్రాధాన్యతను దృష్టిలో ఉంచుకొని నేడు రొడ్డు భద్రతా మాసోత్సవం చేపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రతి శాఖను భాగస్వామ్యం చేస్తూ వినూత్నంగా ప్రజలకు చేరేలా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు. రోడ్డు భద్రత ప్రమాణాల పై వేడుకలను ప్రతి గ్రామంలో జరగాలని అన్నారు. పిల్లల్లో రొడ్డు భద్రతా ప్రమాణాల పై అవగాహన కల్పించేందుకు ప్రైవేట్, ప్రభుత్వ పాఠశాలలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు. సంక్రాంతి సెలవుల తర్వాత విద్యార్థులచే ప్రతి జిల్లా , మండల హెడ్ క్వార్టర్ లో భారీ ర్యాలీ చేపట్టాలని అన్నారు. ఆర్ %డ% బీ, పంచాయతీ రాజ్ శాఖ లు తమ పరిధిలో రొడ్డు భద్రతా ప్రమాణాల కార్యక్రమాలు జరగాలని అన్నారు. రవాణా శాఖ, పోలీస్ శాఖ, విద్యాశాఖ, రొడ్డు భవనాలు, పంచాయతీ రాజ్ శాఖ అధికారులు సమన్వయంతో పనిచేస్తూ రోడ్డు భద్రత కార్యక్రమాలు విజయవంతం చేయాలని అన్నారు. భారీ తుఫాన్లు, వరదలు, రోగాల వల్ల పోయే ప్రాణాల కంటే ప్రమాదంలో అధికంగా ప్రాణాలు కోల్పోతున్నామని, రొడ్డు ప్రమాదాల నియంత్రణకు మనమంతా కలిసి పని చేయాలని అన్నారు. రొడ్డు భద్రతా ప్రమాణాలను పిల్లల సిలబస్ లో కూడా పెట్టెలా చూస్తామని అన్నారు. రోడ్డు భద్రత నియమాలను పాటించని వారి లైసెన్స్ రద్దు చేసి భవిష్యత్తులో జారీ చేసేందుకు వీలు లేకుండా సాఫ్ట్వేర్ రూపొందించేందుకు ప్రయత్నిస్తున్నామని, ప్రతి ఒక్కరు నిబంధనలు పాటించాలని అన్నారు. రోడ్డు భద్రత ప్రమాణాల కార్యక్రమాలకు విస్తృత ప్రచారం ఉండాలని, స్థానిక మంత్రులు, ప్రజాప్రతినిధులను భాగస్వామ్యం చేయాలని అన్నారు. రోడ్డు భద్రత ప్రమాణాల అవగాహన కార్యక్రమాల్లో హెల్మెట్ వినియోగం వల్ల కలిగే లాభాలను విస్తృతంగా ప్రచారం చేయాలని, ద్విచక్ర వాహన దారులు హెల్మెట్ వినియోగించేలా ప్రోత్సహిస్తూ కొంతమందికి హెల్మెట్ పంపిణీ చేయాలని, ఈ కార్యక్రమాలను సామాజిక మాధ్యమాల ద్వారా విస్తృత ప్రచారం కల్పించాలని అన్నారు. మహిళల ప్రయాణికుల సంఖ్య పెరిగిన మార్గాల్లో బస్సులు పెరిగే విధంగా చర్యలు తీసుకోవాలని మంత్రి అన్నారు. రవాణా శాఖ అధికారులు దొడ్డ భద్రతా కార్యక్రమాలను ముందుండి నిర్వహించాలని, పాఠశాలలో రోడ్డు భద్రత ప్రమాణాలపై పోటీ పరీక్షలు నిర్వహించాలని అన్నారు. రెసిడెన్షియల్ పాఠశాలలో పిల్లలకు మెస్ చార్జీలు పెంచామని, వారికి రుచికరమైన నాణ్యమైన ఆహారం అందే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని అన్నారు. పిల్లలకు అందించే ఆహార నాణ్యతను కలెక్టర్లు , ఉన్నతాధికారులు తనిఖీ చేయాలని, ఆహార సరఫరా చేసే కాంట్రాక్టర్లకు బిల్లులు త్వరగా చెల్లిస్తున్నామని , నాణ్యత అంశంలో ఎక్కడ రాజీ ఉండవద్దని అన్నారు. రోడ్డు భవనాల శాఖ స్పెషల్ సీఎస్ వికాస్ రాజ్ మాట్లాడుతూ జనవరి నెల మొత్తం రోడ్డు భద్రత ప్రమాణాల కార్యక్రమాలను నిర్వహించాలని అధికారులకు తెలిపారు. ప్రస్తుత సమాజంలో జరిగే రొడ్డు ప్రమాదాలలో 75 శాతం డ్రైవర్ తప్పుల వల్ల జరుగుతున్నాయని అన్నారు. రాష్ట్రంలోని వాహనాలు నడిపే ప్రతి ఒక్కరికి రోడ్డు భద్రత ప్రమాణాలు, పాటించాల్సిన నియమ నిబంధనల పై అవగాహన కల్పించాలని అన్నారు.రోడ్ల పై ప్రమాదాలు జరిగినప్పుడు అంబులెన్స్ ఏ ఆసుపత్రికి తీసుకుని రావాలి ఒక ప్రణాళిక ఉండాలని, దిని పై అవగాహన కల్పించాలని అధికారులకు ఆయన సూచించారు. ప్రతి జిల్లా స్థాయిలో ఉన్న రోడ్ సేఫ్టీ కౌన్సిల్ సమావేశం నిర్వహించి, ఆక్సిడెంట్ ప్రోన్ ఏరియా గుర్తించాలని, అక్కడ అవసరమైన చర్యలు చేపట్టాలని అన్నారు.ప్రతి పాఠశాల పరిసరాలలో ఎటువంటి ప్రమాదాలు జరగకుండా జాగ్రత్తలు పాటించాలని అన్నారు. పాఠశాలల్లో విద్యార్థులకు చిన్నతనం నుంచి ట్రాఫిక్ రూల్స్ పై అవగాహన ఉండాలని అన్నారు. రోడ్డు భద్రత ప్రమాణాలపై లోకల్ ఎఫ్.ఎం రేడియో, కేబుల్ చానల్స్ లో టెలికాస్ట్ అయ్యేలా చూడాలని అన్నారు. రోడ్లు భవనాల శాఖ, పంచాయతీ రోడ్లు, జాతీయ రహదారుల్లో అవసరమైన సైన్ బోర్డులు ఉండేలా జిల్లా రవాణా శాఖ అధికారి పర్యవేక్షించాలని సూచించారు. వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ పి. ప్రావిణ్య మాట్లాడుతూ జిల్లాలో అన్ని పాఠశాలల ప్రిన్సిపాల్ బాధ్యులతో కూడిన వాట్సాప్ గ్రూపులు తయారు చేసి ప్రతిరోజు వారికి రహదారుల భద్రతపై ఒక సందేశాన్ని పంపిస్తామని దానిని వారు పాఠశాలలో ఉదయం జరిగే అసెంబ్లీలో పిల్లలకు వివరిస్తారని, ఈ నెలలోని ప్రతిరోజు రహదారి భద్రతపై పిల్ల కు అవగాహన కల్పిస్తామని తెలిపారు. అలాగే పాఠశాల విద్యా కార్యక్రమంలో భాగంగా 9, 10 తరగతిలో సిలబస్లో చేర్పితే మంచి ప్రభావం ఉంటుందని అన్నారు. ఈ రహదారి భద్రత మాసోత్సవాలను ఘనంగా నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఎంహెచ్ఓ అప్పయ్య, జిల్లా విద్యాశాఖ అధికారి వాసంతి, ఆర్ఎం ఆర్టిసి భాను ప్రసాద్, ఈఈ ఆర్ అండ్ బి సురేష్, ఈ ఈ నేషనల్ హైవే మనోహర్, ఆర్టిఓ వేణుగోపాల్, కాజీపేట, పరకాల ఏసీపి లు తిరుమల్, సతీష్, ఇతర ఉన్నత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతిభ సంస్థ ద్వారా విద్యార్థులకు ఆల్ ఇన్ వన్ బుక్స్ పంపిణీ

**– ప్రతిభ స్వచ్ఛంద సంస్థ ద్వారా సేవా కార్యక్రమానికి స్వీకారం**
**– ప్రతిభ స్వచ్ఛంద సంస్థ లోగోను ఆవిష్కరించిన ఎమ్మెల్యే**
**– ఉద్యమకారుడు,జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి చిన్నాల కట్టయ్యను సన్మానించిన ఉపాధ్యాయులు**



**ఇనుగుర్తి జనవరి 4(ప్రజా జ్యోతి):** విద్యార్థులు ఉన్నత విద్యను అభ్యసించి మంచి స్థాయికి చేరుకోవాలని ఆలోచనతో జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి చిన్నాల కట్టయ్య శనివారం మండల కేంద్రంలో జిల్లా ప్రజా పరిషత్ సెకండరీ పాఠశాలలో ఆల్ ఇన్ వన్ పుస్తకాలను శాసనసభ్యులు భూక్య మురళి నాయక్ చేతుల మీదుగా పదవ తరగతి విద్యార్థులకు పంపిణీ చేశారు.అనంతరం ఎమ్మెల్యే డాక్టర్ మురళి నాయక్ ప్రతిభ స్వచ్ఛంద సేవా సంస్థ లోగోను ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతి విద్యార్థి పేదరికాన్ని అధిగమించి విద్యలో రాణించినప్పుడే భవిష్యత్ ఉజ్వలమవుతుందన్నారు.సమాజంలో జీవితాలను మార్చేది చదువేనని చదువు చాలా గొప్పదని దానికి కులం, మతం,జాతి అనే తేడాలు ఉండవని విద్యార్థులకు వివరించారు.ఎమ్మెల్యే ఫండ్ నుండి 50 లక్షల రూపాయలు పాఠశాల అభివృద్ధి కోసం కూడా ఏర్పాటు చేశానని అన్నారు.అదేవిధంగా పాఠశాల ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ చూపిస్తూ అభ్యసన,సామర్థ్యాలు, మెరుగుపరిచి ప్రతి విద్యార్థి పబ్లిక్ పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించాలని కృషి చేయాలని అన్నారు.10/10 జిపిఏ వచ్చిన విద్యార్థులకు తగిన బహుమతితో పాటు సన్మాన కార్యక్రమాలు కూడా ఉంటాయని పేర్కొన్నారు. రానున్న పదవ తరగతి వార్షిక పరీక్షల్లో మహబూబాబాద్ జిల్లా అగ్రగామిగా నిలవాలన్న అభిలాషను వ్యక్తపరిచారు.ఈ కార్యక్రమంలో మండల ఎంఈఓ జంగా రూపా రాణి,కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి చిన్నాల కట్టయ్య,జిల్లా ప్రచార కార్యర్శి భైరు అశోక్ గౌడ్, ఏఎంసి డైరెక్టర్ కొట్టం రాము, ప్రధాన కార్యదర్శి వల్లంల మురళి, కుంచాల రమేష్,కొల్లిపాక నారాయణ,మామిడి జనార్ధన్, మలిశెట్టి శ్యామ్,మీటు నాయక్ తో పాటు యూత్ కాంగ్రెస్ నాయకులు,కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు .

# ముగ్గుల పోటీలో గెలుపొందిన మహిళలకు బహుమతులు

**భీమదేవరపల్లి జనవరి 4 ప్రజా జ్యోతి....**




రాష్ట్ర రవాణా ,బీసీ సంక్షేమమంత్రి పొన్నం ప్రభాకర్ ఆదేశానుసారం మండలంలోని గ్రామాలలో మహిళలకు కాంగ్రెస్ నాయకులు ముగ్గుల పోటీలు నిర్వహించారు. శనివారం చంటయ్యపల్లి గ్రామపంచాయతీ కార్యాలయంలో కాంగ్రెస్ గ్రామ అధ్యక్షులు కంతుల నరేందర్ ఆధ్వర్యంలో నిర్వహించిన ముగ్గుల పోటీలలో పలువురు మహిళలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముగ్గులలో గెలిచిన పలువురి



మహిళలకు టిఫిన్ బాక్స్ లను బహుమతిగా అందజేశారు. ఈ పోటీలలో గెలుపొందిన మహిళలను మండల పోటీలకు ఎంపిక చేశారు. ఈ కార్యక్రమంలో వివో అధ్యక్షురాలు కొత్తపల్లి రజిత, కోశాధికారి గుర్రాల మాధవి సిఏ గుంటి పద్మ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాల విద్యాశాఖ సమగ్ర శిక్ష కాంట్రాక్టు ఉద్యోగుల మానవహారం



**భీమదేవరపల్లి జనవరి 4 ప్రజా జ్యోతి....**

హనుమకొండ జిల్లా కేంద్రం హన్మకొండలోని ఏకశిలా పార్కు ధర్నా చౌక్ వద్ద రాష్ట్ర శాఖ పిలుపుమేరకు తమ ఉద్యోగాలను రెగ్యులరైజ్ చేయాలని అప్పటివరకు తక్షణమే పేస్ స్కేల్ అమలు చేయాలని డిమాండ్ చేస్తూ 30 రోజులుగా సమ్మె చేస్తున్నారు. ఈ సమ్మెలో భాగంగా శనివారం ఏకశిలా పార్క్ ధర్నా చౌక్ నుండి కాళోజి సెంటర్ నక్కల గుట్ట చౌరస్తా లో దాదాపు 800 మంది ఉద్యోగులు మానవహారం నిర్వహించి తమ ఉద్యోగాలను



రెగ్యులర్ అప్పటివరకు తక్షణమే పేస్ స్కేల్ అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో హన్మకొండ వరంగల్ జిల్లాల అధ్యక్షులు ఎండి షఫీ, డి శ్రీధర్ ఆధ్వర్యంలో రెండు జిల్లాల సమగ్ర శిక్ష కాంట్రాక్ట్ ఉద్యోగులు పాల్గొన్నారు.

# ఇళ్ల సర్వే మరియు నర్సరీ లను పరిశీలించిన జడ్పీ సీఈఓ



**హసన్ పర్తి,జనవరి-04(ప్రజాజ్యోతి):**

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల ఇంటింటి సర్వే సకాలంలో పూర్తి చేయాలని హనుమకొండ జడ్పీ సీఈఓ విద్యాలత అధికారులకు చూచించారు. శనివారం హసన్ పర్తి మండలం గంటూరు పల్లి గ్రామంలో సర్వే చేస్తున్న తీరును జడ్పీ సీఈఓ పరిశీలించారు. స్వంత ఇంటి స్థలం ఉండి, ఇల్లు లేకుండా ఉన్న వారికి



మొదటి ప్రాధాన్యతగా ఇండ్లు మంజూరీ ఉంటుందని తెలిపారు. ఇంటి స్థలం లేని వారికి రెండవ దశ మంజూరి అవుతాయని ఆమె తెలిపారు. అనంతరం గ్రామంలో నిర్వహిస్తున్న నర్సరీని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో హసన్ పర్తి ఎంపిడిఓ ప్రవీణ్ కుమార్, ఎంపీఓ కట్ల కరుణాకర్ రెడ్డి, హౌజింగ్ ఇఇ రాజేందర్, ఇందిరమ్మ ఇండ్ల కమిటి చైర్మన్,పంచాయతీ కార్యదర్శి,గ్రామస్తులు పాల్గొన్నారు.

# భూపాలపల్లి జిల్లా అభివృద్ధి చూసి కాంగ్రెస్ పార్టీలో చేరికలు

**గణపురం ప్రజాజ్యోతి జనవరి 04**

గణపురం మండలంలో లక్ష్మారెడ్డి పల్లి కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటి అద్యక్షులు సంపత్ రెడ్డి సర్పంచ్ విజయ అశోక్ రెడ్డి ఉపసర్పంచ్ మొలుగూరి రాజు ఆధ్వర్యంలో %దీ=ా% గ్రామ పార్టీ గ్రామ కమిటి అద్యక్షులు ఒద్దుల అశోక్ రెడ్డి వార్డు మెంబర్ మామిడాల శరత్ బాబు ఒద్దుల భరత్ రెడ్డి జన్ను విలియంను భూపలపల్లి శాసన సభ్యులు గౌ''శ్రీ గండ్ర సత్యనారాయణ రావు గారు కాంగ్రెస్ పార్టీ లోకి కండువా కప్పి ఆహ్వానించారు







# నాగారంలో పోలీసుల కార్డన్ సర్చ్

**-కాజీపేట ఏసిపి తిరుమల్**

**హసన్ పర్తి,జనవరి-04(ప్రజాజ్యోతి):** అనుమానిత వ్యక్తులు కనిపిస్తే పోలీస్ లకు సమాచారం ఇవ్వాలని కాజిపేట్ ఏసిపి పుష్పాల తిరుమల్ ప్రజలకు సూచించారు. శనివారం రాత్రి హసన్ పర్తి పోలీస్ స్టేషన్ పరిధిలోని నాగారం నుండి సూదన్ పల్లి శివారు వరకు ఎసిపి,పోలీస్ సిబ్బందితో కార్డన్ సర్చ్ చేపట్టారు. ఈ సందర్భంగా ప్రతి ఇంటిని తనిఖీ నిర్వహించి శాంతి భద్రతల కోసం వారి వివరాలను అడిగి తెలుసుకుని పలు సూచనలు చేశారు. ఈమేరకు నాగారంలో ఎసిపి మాట్లాడుతూ ఎవరైనా అనుమానిత వ్యక్తులు కనిపిస్తే ప్రజలకు సమాచారం ఇవ్వాలని సూచించారు. అలాగే సరైన పత్రాలు లేని వాహనాలు ఉన్నట్లయితే సీజ్ చేస్తామని తెలిపారు. వాహనాలకు సంబంధించిన పత్రాలు చూపించాలని కోరారు సైబర్ నేరాలు, గంజాయి మాదక ద్రవ్యాల వాడకం వల్ల జరిగే అనర్ధాలను ప్రజలకు వివరించారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఈ కార్డన్ సర్చ్ చేపట్టామని పేర్కొన్నారు. కార్డన్ సర్చ్ లో హసన్ పర్తి సిఐ వి.చేరాలు స్థానిక ఎస్ఐలు దేవేందర్,రవికుమార్ తో పాటు ఎసిపి పరిధిలోని పలువురు సిఐ,ఎస్ఐలు మరియు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# ఎంజీఎం హైస్కూల్లో వెజిటబుల్స్ డే వేడుకలు

**గణపురం ప్రజాజ్యోతి జనవరి 04**

గణపురం (ము)స్థానిక ప్రాంతీయ శాఖాహార అభ్యాసాల యొక్క వాంఛనీయత మరియు ప్రయోజనాలను ప్రోత్సహించడానికి పాఠశాలల్లో వెజిటబుల్స్ డే నిర్వహిస్తారు అందులో భాగంగా చెల్పూర్ మేజర్ గ్రామపంచాయతీ పరిధిలోని ఎంజీఎం హైస్కూల్ నందు కూరగాయల పోషక విలువల గురించి రైమ్స్ స్పీచ్ వెజిటబుల్ వేషధారణలు మరియు టేబుల్ పై ఉంచిన వివిధ రకాల కూరగాయల రంగు ఆకారం గుర్తింపు వంటి పలు కార్యక్రమాలు విద్యార్థులచే చేయించారు ప్రీ ప్రైమరీ టీచర్లు శాఖాహారం యొక్క ప్రాముఖ్యతను రైతుల నుండి లభించే వివిధ రకాల కూరగాయలు తినడం వల్ల రోగనిరోధక శక్తితో పాటు ఆరోగ్యాన్ని మెరుగుపరచడానికి ఎలా సహాయపడతాయో తెలుసుకోవడానికి ఇది ఫలవంతమైన రోజుగా భావించాలి అని విద్యార్థిని విద్యార్థులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ గ్యాదంగి సతీష్, పాఠశాల డైరెక్టర్లు గ్యాదంగి తిరుపతి గ్యాదంగి రమాదేవి సిలువేరు శ్రీనివాస్ ప్రిన్సిపాల్ మధుకర్ ప్రీ ప్రైమరీ టీచర్లు లక్ష్మి శ్రీలత ఝాన్సీ హీన మౌనిక శ్వేత వనజ దివ్య శ్రావణి దీప్తి ఉషశ్రీ యాకేష్ తో పాటు మిగతా ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు



# మహిళా డైరీ ని ఏర్పాటు చేయాలి

**జిల్లా కలెక్టర్ ప్రావిణ్య.**

**హనుమకొండ జిల్లా ప్రతినిధి: జనవరి 04, ప్రజా జ్యోతి.**

శనివారం హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావిణ్య కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో జరిగిన సమీక్ష సమావేశంలో పరకాల నియోజకవర్గం లో మహిళా డైరీ ఏర్పాటు చేయడానికి మహిళా సంఘాల్లో గేదలు ఉండి పాలు పోస్తున్న మహిళలను గుర్తించి వారితో మహిళా డైరీ ని ఏర్పాటు చేయటానికి గల అవకాశాలపై సమావేశం నిర్వహించారు. దీనిలో భాగంగా పరకాల నియోజకవర్గం లోని ఆరు మండలాల్లో నిర్వహించిన సర్వే లో వచ్చిన సమాచారం మేరకు ఏ శాఖ వారు ఏం చేయాలనేది చర్చించి వారికి సూచనలు చేయడమైనది. త్వరలో ఎన్ డి సి సి ఎఫ్ ద్వారా డైరీ ఏర్పాటుకు గల అవకాశాలను పరిశీలించి, వారి ఇచ్చిన నివేదిక ప్రకారం డైరీ ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. అనంతరం కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పీఎం



కుసుం లో భాగంగా సౌరశక్తి ఉత్పత్తి కేంద్రాలు ఏర్పాటుకు సంబంధించి స్థ లా లను త్వరలో ఎంపిక చేయాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో డి ఆర్ డి ఓ శ్రీనివాస్ మరియు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# మానవత్వం చాటుకున్న ఏకశిల ప్రైమ్ స్కూల్ విద్యార్థులు





**దామెర, జనవరి 04, ప్రజా జ్యోతి :** దామెర మండలంలోని ఏకశిల ప్రైమ్ పాఠశాల విద్యార్థునీ విద్యార్థులు, మరియు ఉపాధ్యాయులు మానవత్వం చాటుకున్నారు. ఏకశిల చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో సహృదయ వృద్ధాశ్రమాన్ని సందర్శించి శనివారం నిత్యవసర సరుకులు మరియు డబ్బులు ఇచ్చి వారి యొక్క మానవత్వాన్ని చాటుకున్నారు, ఈ సందర్భంగా ఏకశిల విద్యాసంస్థల చైర్మన్ గౌరు తిరుపతిరెడ్డి శుభాకాంక్షలు తెలియజేశారు, ఏకశిల విద్యాసంస్థల డైరెక్టర్ బేతి కొండల్ రెడ్డి గారు మాట్లాడుతూ.. సమాజంలో సాటి మనిషికి సహాయం చేయాలనే నైతిక ప్రవర్తన, మానవతా విలువలు విద్యార్థి దశ నుంచే నేర్పించాలని, గతంలో కూడా ట్రస్ట్ తరపున చాలామందికి ఎన్నో విధాలుగా సహాయ సహకారాలు అందించామని ,అందులో భాగంగానే, మా ఏకశిల చారిటబుల్ ట్రస్ట్ తరపున విద్యార్థులతో కలిసి సహృదయ వృద్ధాశ్రమాన్ని సందర్శించామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల వైస్ ప్రిన్సిపాల్ మణికుమార్, స్టాఫ్ ఇంచార్జ్ విజయ్ కుమార్, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# డబ్ల్యూ ఈ -హబ్ గురించి అవగాహన కలిగి ఉండాలి

**జిల్లా కలెక్టర్ పి.ప్రావిణ్య.**

**హనుమకొండ జిల్లా ప్రతినిధి: జనవరి 04, ప్రజా జ్యోతి.**

ట్రైనింగ్ గురించి అధికారులు చెప్పినట్టు, ఏ విధమైన సమస్యలు తెలత్తకుండ, పూర్తి అవగాహనతో ఉండాలని అన్ని డిపాజిట్లు, ఆర్థికపరమైన అంశాలపై అవగాహన కలిగి ఉండాలని అధికారులకు జిల్లా కలెక్టర్ పి.ప్రావిణ్య సూచించారు. శనివారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో గ్రామీణ పేదరిక నిర్మూలణ సంస్థ (సెర్ప్) సిసిలు, ఏపిఎమ్‌లు, డిపిఎమ్‌లు, మరియు జడ్ఎస్ఈసి సభ్యులకు గ్రామ సంఘం వీవో, మండల సమాఖ్య ఎంఎంఎస్ జిల్లా సమాఖ్య జడ్ఎస్ ఉప విధులు నిబంధనావళి మరియు ఆర్థిక నియమాలపై శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. శాయంపేట మండలంలో చాలా తక్కువ స్థాయి లో చిన్న స్థాయి వ్యాపారులు, మహిళలకి సంబంధించిన వ్యాపారాలు ఎందుకు



ఉన్నాయి అని అడిగి తెలుసుకున్నారు, వచ్చే సమావేశంలో పూర్తి స్థాయిలో తమ వ్యాపారాలు ఉండేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రతి జిల్లా, మండల, ఆర్పీ అధికారులు తమ పెట్టుబడుల ద్వారా పెట్టిన వ్యాపారాలు ఎలా ఉందో తనిఖీ చెయ్యాలని కోరారు, రాబడుల గురించి ప్రతి రిపోర్ట్ బద్రపరుచుకునేల చర్యలు తీసుకోవాలని , వారి ప్రతి వ్యాపార కేంద్రాలను సందర్శించి వ్యాపార సలహా, సూచనలు కల్పించాలని కోరారు. ప్రతి మండలంలో ఇందిరా మహిళా శక్తి పథకం కింద సోలార్ పవర్ ప్రాజెక్ట్, మండలానికి 350 మంది నీ ఎన్నిక చేసి కుట్టు మిషన్ ట్రైనింగ్ సెంటర్లు నిర్వహించాలని కోరారు. డబ్ల్యూ ఈ -హబ్ గురించి ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని అన్నారు. అందులో తమ వ్యాపారం ఎలా అభివృద్ధి పథంలో నడపాలో ట్రైనింగ్ తీసుకోవాలని అని అన్నారు, తద్వారా మంచి లాభాలు పొందేలా చూడాలని అన్నారు. శిక్షణ కార్యక్రమంలో జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి యం.శ్రీను, తదితరులు పాల్గొన్నారు.



## కమ్యూనిటీ సానిటరీ కాంప్లెక్స్ భూమి పూజ

**దామెర, జనవరి 04, ప్రజా జ్యోతి:**



మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం లో మంజూరైన కమ్యూనిటీ సానిటరీ కాంప్లెక్స్ భవనానికి శనివారం భూమి పూజ నిర్వహించారు. దామెర పీహెచ్సీ ఆవరణలో కమ్యూనిటీ సానిటరీ కాంప్లెక్స్ మంజూరు అయ్యింది. ఇట్టి పని 3 లక్షలు రూపాయలు ఎస్టిమేషన్ కాస్ట్ మంజూరైంది. 2,10,000 ఈజీఎస్ నిధులు, 90,000 జిపి నిధులతో నిర్మాణం చేయనున్నారు. మర్చి 31 లోపు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఆదేశాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ శ్రీనివాస్ రెడ్డి, ఎస్సై అశోక్, పీహెచ్సి మెడికల్ ఆఫీసర్ మహేందర్, ఏపీవో, ఈసీ తదితరులు పాల్గొన్నారు.

## వీరభద్ర స్వామి బ్రహ్మోత్సవాల పోస్టర్ ఆవిష్కరించిన మంత్రి పొన్నం

**భీమదేవరపల్లి జనవరి 4 ప్రజా జ్యోతి....**





తెలంగాణలో ప్రసిద్ధి చెందిన మండలంలోని కొత్తకొండ శ్రీ వీరభద్ర స్వామి బ్రహ్మోత్సవాల పోస్టర్ను రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఆవిష్కరించారు. శనివారం హైదరాబాదులోని మంత్రి కార్యాలయంలో దేవాదాయ ధర్మాదాయ శాఖ ఆదేశానుసారం దేవాలయ కార్యనిర్వహణాధికారి పి కిషన్ రావు నేతృత్వంలో అర్చక బృందం వెళ్లి మంత్రిని ఘనంగా సన్మానం చేసి అర్చకులు స్వామివారి తీర్థ ప్రసాదాలను అందజేసి ఘనంగా సన్మానించారు. అనంతరం మంత్రి చేతుల మీదుగా పోస్టర్ను ఆవిష్కరించారు. అదేవిధంగా దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖకు, దేవాదాయ శాఖ రాష్ట్ర అధికారులకు ఈనెల 10న జరగబోవు శ్రీ వీరభద్ర స్వామి వారి కళ్యాణ మహోత్సవ ఆహ్వాన పత్రికను అందజేసి బ్రహ్మోత్సవాలకు విచ్చేయవలసినదిగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో దేవాలయ కార్యనిర్వాణాధికారి పి కిషన్ రావు తో పాటు అర్చకులు, సిబ్బంది పాల్గొన్నారు.

## మృతి చెందిన వ్యక్తి కుటుంబానికి బియ్యం వితరణ

**హసన్ పర్తి,జనవరి-04(ప్రజాజ్యోతి):** హసన్ పర్తి మండలం పెంబర్తి గ్రామంలో ఇటీవల యూత్ కాంగ్రెస్ నాయకుడు సౌరం రాము మరణించిన విషయం తెలుసుకొని వారి కుటుంబానికి 50 కిలోల బియ్యం ను అందించిన హన్మకొండా జిల్లా కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు పింగిలి.వెంకట్రాం నరసింహారెడ్డి. ఈ యొక్క కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షులు రమేష్, గ్రామ మాజీ సర్పంచ్ పూల, ఉప సర్పంచ్ సునీల్, సీనియర్ గ్రామ పార్టీ నాయకులు సౌరం.సుధాకర్, కొయ్యడ సునీల్, గోపాల్ గౌడ్, నాగరాజ్ గౌడ్, మాజీ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు సౌరం చరణ్ తేజ, సుభాష్ గౌడ్, రవి పాల్గొన్నారు.



# రైతులకు రుణమాఫీ, రైతు భరోసా నిధులు వెంటనే చెల్లించాలి

**వామపక్ష పార్టీల నాయకుల డిమాండ్**

**తొర్రూరు, జనవరి 4 ( ప్రజా జ్యోతి )**

ఎన్నో ఆశలతో రాష్ట్ర ప్రజల ఆకాంక్షలు నెరవేరుస్తారని తెలంగాణ రాష్ట్ర ప్రజలు నమ్మి, కాంగ్రెస్ పార్టీకి ఓట్లు వేసి అధికారంలోకి తీసుకువచ్చి సంవత్సరకాలం గడిచిన, ఎన్నికలలో ఇచ్చినా వాగ్దానాలను అమలు చేయలేక పోయిందని సిపిఐ రాష్ట్ర నాయకులు తమ్మెర విశ్వేశ్వరరావు, సిపిఐఎంఎల్ మాస్ లైన్ జిల్లా సహాయ కార్యదర్శి కొత్తపల్లి రవి, సిపిఎం జిల్లా నాయకులు ఎం అశోక్ అన్నారు. శనివారం తొర్రూర్ విశ్రాంతి భవనంలో జరిగిన సమావేశం లో వారు మాట్లాడుతూ రైతులకు పూర్తిగా రెండు లక్షల వరకు రుణమాఫీ చేస్తామని ప్రకటించిన ప్రభుత్వం, నవంబరు 30వ తారీకు నాడు మహబూబ్ నగర్ జిల్లాలో రైతు పండగ పేరున పెట్టిన బహిరంగ సభలో, రెండు లక్షల లోపు ఉన్న రైతులందరికీ మాఫీ చేస్తున్నామని ప్రకటించి నేటికీ 35 రోజులు అయినా గాని, ఇంతవరకు బ్యాంకులలో రైతుల ఖాతాలలో రుణమాఫీ పైసలు జామ కాలేదు. దీనితో రైతులు కొత్త పంట రుణాలు తీసుకోవాలా? వద్దా? అనే మీమాంసలో రుణాలను రీ షెడ్యూల్ చేయక, మిత్తి భారం రైతుల మీద పడుతున్నది. ప్రభుత్వం ప్రకటించిన విధంగా రుణమాఫీ దాదాపు 40 శాతం మంది రైతులకు కూడా కాలేదు .రెండు లక్షలకు పైగా ఉన్న రుణాల మాఫీ కూడా ఊసే ఎత్తట్లేదు. ముఖ్యమంత్రి, మంత్రులు. దీనివల్ల ప్రభుత్వం మీద ఆశలు పెట్టుకున్న ప్రజలు అగమ్య గోచరణలో రైతాంగం ఇవాళ కొట్టుమిట్టాడుతూ ఉన్నది. ఇదే కాకుండా వృద్ధులకు ఇచ్చే ఆసరా పింఛన్లను కూడా 4000 రూపాయలకు పెంపు, వాగ్దాన ఇచ్చిన, ఇంతవరకు దాని మాటే ఎత్తడం లేదు. ఈ ప్రభుత్వం చేసిన వాగ్దానాలను సంపూర్ణంగా అమలు చేయకుండా, వ్యవసాయ కూలీలకు సంవత్సరానికి 12 వేల రూపాయలు ఇస్తున్నామని ప్రభుత్వం, ప్రకటనలు ఉపముఖ్యమంత్రితో సహా ప్రకటనలు జారీ చేస్తున్నారు. అన్ని వివరాలు ఉన్న రైతులను రైతు భరోసా కోసం కొత్తగా దరఖాస్తు పెట్టుకోవాలని విస్తృతంగా మీడియాలలో ప్రచారం చేస్తూ,ఎటువంటి సమాచారం లేని వ్యవసాయ కూలీల లకు,12 వేల రూపాయల సంక్రాంతి పండగ కు ఇస్తున్నామని ఏ విధంగా ప్రకటిస్తున్నారో ప్రభుత్వ పెద్దలకే తెలియాలన్నారు .మహిళలకు ఫ్రీ బస్సు తప్ప, ఈ



ప్రభుత్వం అమలు చేశామని చెప్పే పథకాలు ఏ ఒక్కటి కూడా సంపూర్ణంగా అమలు కాక, తెలంగాణ ప్రజలు ఏమి చేయాలో తెలియలేని తెలియని స్థితిలో ప్రజలు ఉన్నారు. కాబట్టి ఇప్పటికైనా ప్రభుత్వం అమలు చేసే విషయాలను మాత్రమే ప్రకటనలు చేసి, వాటిని సంపూర్ణంగా అమలు చేయాలని, దరఖాస్తుల పేరుమీద, సర్వేల పేరు మీద, కాలయాపన చేస్తూ రైతులను , తెలంగాణ ప్రజలను మోసం చేయొద్దని మేము వామపక్ష పార్టీలుగా సిపిఐ ,సిపిఎం, సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ పార్టీలు డిమాండ్ చేస్తున్నాయి. రైతు భరోసా కు దరఖాస్తుల పేరిట వస్తున్న వార్తలను ఖండిస్తూ, వెంటనే రైతు భరోసా నిధులు అందరి రైతులకు, వ్యవసాయం చేసే భూములు అన్నిటికీ ఇవ్వాలని, రైతు రుణమాఫీ వెంటనే అందరి రైతులకు నిధులు రైతుల ఖాతాలో జమ చేయాలని, ఈ డిమాండ్ పై జనవరి 6న ఉదయం 11 గంటలకు సిపిఐ, సిపిఐఎం, సిపిఐ ఎంఎల్ మాస్ లైన పార్టీలు మరియు రైతు సంఘాల ఆధ్వర్యంలో తొర్రూరు డివిజన్ కేంద్ర%శీ% లో ధర్నా రాస్తారోకో నిర్వహిస్తున్నామని ప్రకటించినారు. ఇప్పటికైనా ప్రభుత్వం దిగివచ్చి ఏ వాగ్దానాలు ఇచ్చారో ఆ వాగ్దానాలను సంపూర్ణంగా అమలు చేసి, తెలంగాణ రైతులను ఆదుకోవాలని, అమలు చేయలేని మాటలను పేపర్ ప్రకటనల ద్వారా ప్రకటనలు చేస్తూ ప్రజలని మోసం చేయొద్దని, డిమాండ్ చేస్తున్నాం. ఈ కార్యక్రమంలో భారత కమ్యూనిస్టు పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు ఓమ భిక్షపతి ,సిపిఐ(ఎంఎల్ ) మాస్ లైన్ తొర్రూర్ డివిజన్ కార్యదర్శి ముంజంపల్లి వీరన్న, సిపిఎం మండల కార్యదర్శి యాకుబ్ , సిపిఐ మండల కార్యదర్శి బందు మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

# కొనసాగుతున్న సివిల్ సప్లై హమాలీ కార్మికుల సమ్మె

**మరిపెడ,జనవరి04(ప్రజాజ్యోతి)**

మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండల కేంద్రంలో సివిల్ సప్లై హమాలీ కార్మికుల నిరవధిక సమ్మె కొనసాగుతుంది.తమ డిమాండ్ల ను పరిష్కరించాలని సివిల్ సప్లై హమాలీ యూనియన్(ఏఐటియుసి అనుబంధం) ఆధ్వర్యంలో హమాలీ కార్మికులు మరిపెడ మండల కేంద్రంలోని సివిల్ సప్లై గోదాం ఎదుట చేపట్టిన నిరవధిక సమ్మె శనివారం నాలుగో రోజుకు చేరుకుంది.ఈ సందర్భంగా సివిల్ సప్లై హమాలీ యూనియన్ అధ్యక్షులు వెల్లుట్ల నారాయణ మాట్లాడుతూ సివిల్ సప్లై హమాలీల సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు.పెంచిన హమాలీ రేట్ల జీఓను వెంటనే అమలు చేయాలని,410 జిఓ ప్రకారం హమాలి కార్మికులను 4వ తరగతి ఉద్యోగులుగాగుర్తించాలన్నారు. ప్రతి హమాలి కార్మికుడికి ఈఎస్ఐ కార్డు వెంటనే ఇవ్వాలని,దిగిపోయిన హమాలికి వెంటనే పించన్ ఇవ్వాలన్నారు.గోదాంలో పనిచేసే హమాలికి ఏదైనా దెబ్బ తగిలితే వెంటనే భీమా అమలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ ఉపాధ్యక్షుడు పి.వెంకన్న,కార్యదర్శి మల్లెపాక యాకన్న,ఉపాధ్యక్షుడు ఎం. వెంకన్న, కోశాధికారి అంజి,సభ్యులు కార్తీక్, వెంకటేష్, వెంకన్న,బద్రు,హనుమంతు,వెంకన్న,వీరన్న,రమేష్,మధు,రమేష్, ఎల్.వెంకన్న,సైదులు,వెంకన్న తదితరులు పాల్గొన్నారు.



## నూతనంగా నిర్మిస్తున్న బి.ఆర్.ఎస్ పార్టీ కార్యాలయంలోనీ ఆవరణలో బోరు మోటర్ ఫిట్టింగ్

### జిల్లా నాయకులు బిల్లా సుధీర్ రెడ్డి

**రాయపర్తి , జనవరి 4, ప్రజా జ్యోతి.**

రాష్ట్ర మాజీ మంత్రివర్యులు, పాలకుర్తి బి.ఆర్.ఎస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు శనివారం రాయపర్తి మండల కేంద్రంలోని నూతనంగా నిర్మాణం చేపడుతున్న బి.ఆర్.ఎస్ పార్టీ కార్యాలయంలో శనివారం బోర్ మోటర్ ఫిట్ చేయించిన బి.ఆర్.ఎస్ పార్టీ జిల్లా నాయకులు బిల్లా సుధీర్ రెడ్డి, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు, మండల పార్టీ సోషల్ మీడియా అధ్యక్షుడు ఆశ్రఫ్ పాషా, పార్టీ కార్యాలయ కార్యదర్శి ఉబ్బని సింహాద్రి,తదితరులు పాల్గొన్నారు.



## స్థానిక సంస్థల ఎన్నికల్లో యూత్ కాంగ్రెస్ సత్తా చాటాలి



**యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు నరేందర్**

**మంగపేట,డిసెంబర్04(ప్రజా జ్యోతి ):**

రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో యూత్ కాంగ్రెస్ సత్తా చాటాలి అని యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడునరేందర్ అన్నారు.ఈ సందర్భంగా యూత్ కాంగ్రెస్ ఆత్మీయ సమ్మేళనం శనివారం మంగపేట మండల కేంద్రంలో ఏర్పాటు చేశారు. నరేందర్ మాట్లాతు రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి,స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క అదేశాల మేరకు , ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పైడకుల అశోక్, యువజన కాంగ్రెస్ రాష్ట్ర సెక్రటరీ ధనసరి సూర్య , ములుగు జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఇస్సార్ ఖాన్ ఆధ్వర్యంలో సమిష్టిగా కృషి చేసి స్థానిక సంస్థల్లో మన సత్తా చాటాలి అని కోరారు.అలాగే రాష్ట్ర ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజల జీవితాల్లో వెలుగులు నింపుతూ ప్రతి ఒక్కరికి అండగ నిలవడం చాలా సంతోషకారమని అన్నారు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసొస్తున్న ప్రతి ఒక్క పథకానికి ప్రజలు బ్రహ్మరథంపడుతున్నారని అన్నారు. మంత్రి సీతక్క నేతృత్వంలో అటు రాష్ట్రములో ఇటు జిల్లాలో అభివృద్ధి కి నిలువెత్తు నిదర్శనముగా కనపడుతుంది అని అన్నారు అన్ని వర్గాల ప్రజల కళ్ళలో సంతోషం చూస్తున్నామని కొనియాడారు. రానున్న స్థానిక ఎన్నికల్లో యువత ముందు ఉండి మండలములోన్ని అన్ని గ్రామాల్లో కాంగ్రెస్ చాత్తా చాటాలని ఆయన అన్నారు. మన కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న గొప్ప గొప్ప పనులు చాలు ప్రజలు గుండెల్లో పెట్టుకుని చూడ్డానికి అని ఆయన కొనియాడారు. కాంగ్రెస్ పార్టీ చేస్తున్న గొప్ప గొప్ప కార్యక్రమాలని గడప గడపకి చేర్చడములో యువత గా మనమంతా కీలక పాత్ర వహించాలని ఆయన అన్నారు. యూత్ కాంగ్రెస్ మండల గౌరవ అధ్యక్షులు భాను చందర్, పార్లమెంట్ లెవల్ సోషల్ మీడియ కో-ఆర్డినేటర్ మనివర్మ,ఉపాధ్యక్షులు కుర్సం రమేష్,ప్రధాన కార్యదర్శులు చెట్టుపల్లి ముకుందాం, బాడిశ ఆదినారాయణ,సీనియర్ యూత్ నాయకులు కప్ప ముకుందాం,నాగార్జున,శేఖర్,ఎడ్ల నరేష్,మూగల చంటి,ఎల్పి కిరణ్,గద్దల సాయి, మద్దెల ప్రవీన్,సాంబ మధు,సతీష్, మల్యాల నరేష్,మురళి, నాగేంద్రబాబు, అక్షయ్,వెంకటేష్,రాజు,అరవింద్,చంటి,తదితరులు పాల్గొన్నారు.

## చైనా మాంజా అమ్మితే కఠినచర్యలు

**– సర్కిల్ ఇన్స్పెక్టర్ రాజ్ కుమార్**

**మరిపెడ,జనవరి04(ప్రజాజ్యోతి)**

గాలిపటాలు ఎగురవేసేందుకు చైనా మాంజాను విక్రయించినా, వినియోగించినా కఠిన చర్యలు తప్పవని మరిపెడ సర్కిల్ ఇన్స్పెక్టర్ రాజ్ కుమార్ హెచ్చరించారు. మరిపెడ మండల కేంద్రంలో వివిధ షాపుల్లో ఆకస్మిక తనిఖీలు చేశారు. దుకాణదారులతో మాట్లాడుతూ చైనా మాంజా వల్ల మనుషులకు, పక్షులకు, పర్యావరణానికి తీవ్ర నష్టం వాటిల్లుతుందని, ఈ విషయం దృష్టిలో పెట్టుకొని చైనా మాంజా విక్రయిస్తూ పట్టుబడితే ఐదేళ్ల వరకు జైలుశిక్ష పడే అవకాశం ఉందని స్పష్టం చేశారు. సర్కిల్ ఇన్స్పెక్టర్ తో సబ్ ఇన్స్పెక్టర్ సతీష్ , పోలీస్ సిబ్బంది తదితరులు ఉన్నారు.



# మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే గండ్ర

**టేకుమట్ల జనవరి 04 (ప్రజాజ్యోతి**

న్యూస్ మండలంలోని ఆశిరెడ్డిపల్లి గ్రామ వాస్తవ్యులు,బిఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు జెట్టి మహేందర్ తండ్రి కీ.శే.జెట్టి రాజయ్య ఇటీవల మరణించగా వారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళు లర్పించి,వారి కుటుంబ సభ్యులను పరామర్శించి,ప్రగాఢ సానుభూతి తెలియచేసిన భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణారెడ్డి. వారివెంట బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు సల్ల రవి గౌడ్,మాజీ ఎంపీపీ రెడ్డి మల్లారెడ్డి,ప్రధాన కార్యదర్శి ఆకునూరి తిరుపతి,మాజీ సర్పంచ్ లు మహేష్, రవీందర్,పున్నం చంద్రయ్య,మాజీ కో ఆప్షన్ సభ్యులు అబ్బల్,మాజీ ఏఎంసి డైరెక్టర్ మారం లింగారెడ్డి,మాజీ ఉప సర్పంచ్ చలుకాని శంకర్,సీనియర్ నాయకులు జంగపల్లి సారయ్య,నేరెళ్ల రామకృష్ణ,జెట్టి మధునయ్య,జెట్టి శ్రీను, ప్రభాకర్



రావు,యూత్ నాయకులు అక్రమ్, సోషల్ మీడియా కన్వీనర్ దేవేందర్ పటేల్,మేడిపల్లి రవి, సోల్లెటి నరేష్, మద్యల సిద్ధూ,జెట్టి రఘు,గువ్వాడి లక్ష్మణ్ తదితరులుపాల్గొన్నారు.

# ఆదివాసుల చైతన్యం కోసం జీపు యాత్ర

**వెంకటాపురం,జనవరి 04 (ప్రజాజ్యోతి) :**

ములుగు జిల్లా వెంకటాపురం మండలంలో తెలంగాణ భూమిపుత్ర ఆదివాసి సంఘం (టిబిఏఎస్)ఆధ్వర్యంలో ఆదివాసీల చైతన్య జీపు యాత్రను ప్రారంభించారు.శనివారం మండల కేంద్రంలో కొమరం భీమ్ సెంటర్ లో సీనియర్ నాయకులు తాటి. నరసింహారావు,భూమిపుత్ర ఆదివాసి సంఘం రాష్ట్ర అధ్యక్షులు కొబ్బరికాయ కొట్టి చైతన్య యాత్రను జండా ఊపి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆదివాసీ నాయకులు మాట్లాడుతూ..భారత రాజ్యాంగంలో ఆదివాసులకు 5,6వ షెడ్యూల్డ్ ప్రాంతంలో కల్పించిన హక్కులు చట్టాల పైన ఆదివాసీలందరూ పూర్తి అవగాహన కలిగి ఉండాలని,ఆదివాసుల్లో చైతన్యం తీసుకురావడం కోసం ఈ జీప్ యాత్రను ప్రారంభించి ఆదివాసి గుడాల్లో పర్యటన నిర్వహిస్తున్నామని తెలిపారు.ఏజెన్సీ ప్రాంతంలో 1/59,1/70 చట్టాలను ప్రభుత్వాలు పటిష్టంగా అమలు చేయకుండా నీరుగారిస్తున్నాయని, ఆదివాసీల భూములు గిరిజనేతరుల స్వాధీనంలోకి వెళ్లిపోయాయని తినంతటికీ అధికారుల నిర్లక్ష్యమే కారణమని అన్నారు.జల్ జంగిల్ జమీన్ నినాదంతోటి ఆదివాసి యువత పోరాటానికి నడుం బిగించి




ముందడుగు వేయాలని కోరారు.ప్రతి ఆదివాసి యువతీ,యువకులు ఆదివాసి హక్కులు,చట్టాల పైన పూర్తిగా అవగాహన కలిగిన నాడే ఏజెన్సీ ప్రాంతంలో ఆదివాసుల సమస్యలు తిరుగుబాటు చేయగలరని అన్నారు.ఈ కార్యక్రమంలో పూనెం.మునేశ్వరరావు,జిల్లా కన్వీనర్ తాటి.లక్ష్మణ్,మండల అధ్యక్షులు పోడం.రాజేష్, పూనెం.నాగరాజు,కోరం.దిలీప్, పూనెం.పవన్ కుమార్,వాసం.వినయ్,తెల్లం.చందు, నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

# కృత్రిమ కాలు ఏర్పాటు చేయూత

**వెంకటాపురం జనవరి 04 (ప్రజాజ్యోతి) :**

ములుగు జిల్లా వెంకటాపురం మండలంలోని వి.ఆర్.కె పురం గ్రామానికి చెందిన డ్ర.సునీత గత సంవత్సరం జూన్ లో రాచపల్లి అటవీ ప్రాంతంలో ఉన్న దేవతకు మొక్కులు చెల్లించుకోవడానికి వెళ్లే క్రమంలో పోలీసుల కోసం మావోయిస్టులు అమర్చిన మందు పాతర పేలిన ఘటనలో తీవ్ర గాయాల పాలైంది.ఈ ప్రమాదంలో డ్ర.సునీత తన ఎడమకాలు చిద్రం కావడంతో పూర్తిగా కోల్పోవడం జరిగింది.విషయం తెలుసుకున్న మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు తక్షణం ఆర్థిక సహాయం చేయడమే కాకుండా,భారతీ వికాస్ పరిషత్ చారిటబుల్ ట్రస్ట్ ను సంప్రదించి వెంకటాపురం పోలీసుశాఖ సహకారంతో ఆ మహిళకు కృత్రిమ కాలును అమర్చడం జరిగింది.ఈ సందర్భంగా శనివారం మండల కేంద్రంలోని ప్రభుత్వ అతిథి గృహం ప్రాంగణంలో అధికార పార్టీ నాయకులను కలిసిన బాధిత మహిళ ప్రమాదం నుండి కోలుకొని నేను మళ్లీ ఈ విధంగా నడవడానికి సహాయ,సహకారాలు అందించిన భద్రాచలం ఎమ్మెల్యే,పోలీస్ అధికారులకు, నాయకులకు కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పిఏసిఎస్ ఛైర్మన్ చిడెం.మోహన్ రావు,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సయ్యద్ హుస్సేన్,ముద్దుకూరి.ప్రసాద్, రమేష్,డ్ర. రవి,గాందెర్ల.నాగేశ్వరరావు బాధితురాలి భర్త మహేష్ పాల్గొన్నారు.



## టేకుమట్ల నూతన ప్రెస్ క్లబ్ కమిటీని సన్మానించిన నేరెళ్ల రామకృష్ణ గౌడ్

**టేకుమట్ల జనవరి 04 (ప్రజాజ్యోతి న్యూస్**

జయశంకర్ భూపాలపల్లి జిల్లా టేకుమట్ల మండల నూతన ప్రెస్ క్లబ్ కమిటీని మండల కార్మికశాఖ అధ్యక్షుడు నేరెళ్ల రామకృష్ణ గౌడ్ శాలువాతోసన్మానం చేసిశుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా ఉంటూ సేవ చేయాలని నిజాలు నిర్భయంగా వ్రాయాలని ఆయన అన్నారు. ఈకార్యక్రమంలో ప్రెస్ క్లబ్ మండల అధ్యక్షులు బొంగోని నరేష్ గౌడ్, ప్రధాన కార్యదర్శి గొల్లెపెల్లి సంతోష్ గౌడ్, ఉపాధ్యక్షులు అంబుల కుమార్ యాదవ్, కార్యదర్శి ఆకునూరి సతీష్,తదితరులు పాల్గొన్నారు.





# నూతన రెవెన్యూ చట్టంతో ఏజెన్సీ చట్టాలకు తూట్లు

**వెంకటాపురం,జనవరి 04 (ప్రజాజ్యోతి) :**


కొత్తగా రూపొందించిన రెవెన్యూ చట్టంతో ఏజెన్సీలో ఆదివాసి చట్టాలకు ప్రమాదం ఏర్పడే అవకాశం ఉందని ఆదివాసీ నాయకులు ఆరోపించారు.శనివారం ఆలుబాక గ్రామంలో ఆదివాసి సంక్షేమ పరిషత్ ఆధ్వర్యంలో కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది.ఈ సమావేశంలో ఆ సంఘం మండల ఉపాధ్యక్షులు తాటి.రాంబాబు పాల్గొని మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం తర్వాత ఐదవ షెడ్యూల్ ప్రాంతంలో ఆదివాసుల స్థితిగతులు ఇబ్బందికరంగా మారాయని అన్నారు.కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నిరంకుశ వైఖరి ఆదివాసి హక్కులు,చట్టాలను హరించడం కోసమే అని మండిపడ్డారు.గిరిజనులకు రక్షణ కవచం లాంటి ఎల్ టి ఆర్,1/70చట్టాలను నిర్వీర్యం చేసే విధంగా రాష్ట్ర ప్రభుత్వం కుట్రపూరితంగా వ్యవహరిస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు.ఏజెన్సీ ప్రాంతంలో నూతన రెవెన్యూ చట్టాన్ని అమలు చేయొద్దని ప్రభుత్వాన్ని కోరారు.ఆదివాసుల సాగులో ఉన్న ప్రభుత్వ అసైన్మెంట్ భూములకు పట్టాలు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. మీడియం. అర్జున్,సంద. కన్నయ్య, మడకం, ప్రసాద్, మడి.సమ్మయ్య,కుంజ.నాగేశ్వరరావు పాల్గొన్నారు.

# వాహనదారులు రోడ్డు భద్రతా నియమాలు పాటించాలి

**- మరిపెడ సబ్ ఇన్స్పెక్టర్ సంతోష్**

**మరిపెడ,జనవరి04(ప్రజాజ్యోతి)**

వాహనాదారులు రోడ్డు భద్రతా నియమాలు పాటించాలని సేఫ్టీకి ప్రాధాన్యత ఇవ్వాలని తమపైన ఆధారపడిన కుటుంబ సభ్యుల సంక్షేమం కోసం ఆలోచించాలని మరిపెడ సెకండ్ ఎస్సై గండ్ర సంతోష్ అన్నారు.శనివారం మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో మండల పరిధిలోని వాహనదారులకు రోడ్డు భద్రత పై అవగాహన కల్పించారు.రోజురోజుకు వాహనాల సంఖ్య విపరీతంగా పెరగడంతో రోడ్డు ప్రమాదాలు ఎక్కువగా చోటు చేసుకుంటున్న ప్రస్తుత తరుణంలో రోడ్డు భద్రతపై ప్రతి ఒక్క వాహనదారుడు శ్రద్ధ వహించాలని,ప్రభుత్వ నిబంధనలు పాటిస్తూ సేఫ్టీకి ప్రాధాన్యత ఇస్తూ వాహనాలు నడపాలని,ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని,ఇన్సూరెన్స్ ప్రీమియం సమయం ప్రకారం చెల్లించాలని,నిబంధనలు పాటించని వారిపైన ప్రస్తుత చట్టం ప్రకారం అధిక జరిమానా పడే అవకాశం ఉన్నందున జాగ్రత్త వహించాలని వాహనదారులను ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో ఆయన వెంట హెడ్ కానిస్టేబుల్ కాటయ్య, కానిస్టేబుల్ స్వామి,ఇతర సిబ్బందిసందీప్, వాహనదారులు, తదితరులు పాల్గొన్నారు.



## మాకుల ఆలయంలో ప్రత్యేక పూజలు

**మరిపెడ,జనవరి04(ప్రజాజ్యోతి):**

ధనుర్మాసం పురస్కరించుకుని మున్సిపల్ కేంద్రంలోని సుప్రసిద్ధ స్వయంభు మాకుల శ్రీ వేంకటేశ్వర ఆలయంలో శనివారం భక్తుల రద్దీ తో కిటకిటలాడింది.మహా విష్ణువును భక్తిమార్గం ద్వారా సులభంగా తన పాశురాల ద్వారా కీర్తనం చేసి స్వామిలో అమ్మవారు లీనమైన తీరు భక్తులకు అర్చకులు నల్లన్ చక్రవర్తుల లక్ష్మణ చార్యులు వివరించారు.హరినామ సంకీర్తన ద్వారా జగన్నాథుని చేరుకోవచ్చని గోదాదేవి లోకానికి చా టిందన్నారు.పరమ పవిత్రమైన ధనుర్మాస లో స్వామి వారిని కొలిచిన వారికి ఇహ పర బాధలు తొలగి శాంతి సౌభాగ్యం కలుగుతాయని తెలిపారు. కార్యక్రమంలో పుల్లి శ్రీను,దిలీప్,ముది రెడ్డి రవీంద్ర రెడ్డి తదితరులు పాల్గొన్నారు.





## చలికాలంలో ప్రజలు తగు జాగ్రత్తలు పాటించాలి

**– జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి సాంబశివరావు**

**వరంగల్ సిటీ, జనవరి 4 (ప్రజాజ్యోతి):**

నగరంలోని ఖిలావరంగల్ పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి సాంబశివరావు శనివారం పర్యటించి వైద్య సిబ్బంది ప్రజలకు అందించవలసిన సేవల గురించి, సమయపాలన గురించి వివరించడం జరిగినది. సాధారణంగా చలికాలంలో చిన్నపిల్లలు, వృద్ధులు అనారోగ్య సమస్యలు, ముక్కు కారడము, అస్తమ, శ్వాస కోస వ్యాధులు, హార్ట్ ఎటాక్స్ ,చర్మ సంబంధిత వ్యాధులు మొదలగునవి ఎక్కువగా వచ్చే అవకాశము ఉంటుంది. కాబట్టి ప్రజలు తగు జాగ్రత్తలు తీసుకోవాలని చిన్న పిల్లలకు, వృద్ధులకు షెటర్స్, గ్లౌజస్ ,దుప్పట్లు నిండుగా కప్పుకొని చలికి గురి కాకుండా ఉండాలని కోరినారు. ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలను చేరుకోవాలని మాతా శిశు సంరక్షణ, ప్రభుత్వ హాస్పిటల్ లో డెలివరీలు, వ్యాధి నిరోధక టీకాలు, అందించాలని కోరినారు. సంక్రమిత వ్యాధులు, అసంక్రమిత వ్యాధులు నిర్ధారణ పరీక్షలు చేయించి తగు చికిత్సలు అందించాలని కోరినారు. ప్రజలు వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది సూచనలు పాటిస్తూ ఆరోగ్యంగా ఉండడానికి ప్రయత్నం చేయాలని తెలిపినారు. ఏమైనా ఆరోగ్య సమస్యలు వచ్చినట్లయితే వెంటనే సిబ్బంది ద్వారా తగు చికిత్సలు తీసుకోవాలని కోరినారు. పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ప్రజల ఆరోగ్య అవసరాలకు నిర్మించినారు. కాబట్టి సిబ్బంది సమయపాలన పాటించి ప్రజలకు నాణ్యమైన ఆరోగ్య సేవలు అందించాలని కోరినారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులు డాక్టర్ రమ్య, డెమో అనిల్ కుమార్ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రజా ప్రభుత్వం విద్యపై ప్రత్యేక దృష్టి సారిస్తుంది

**ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు**

**టేకుమట్ల జనవరి 04 ప్రజాజ్యోతి న్యూస్**



ప్రజాప్రభుత్వం విద్యపై ప్రత్యేక దృష్టి సారిస్తుందని, ప్రభుత్వానికి విద్యా, వైద్యరంగాలను రెండు కళ్లుగా భావించి అధిక ప్రాధాన్యత ఇస్తున్నట్లు భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు.మండలంలోని కస్తూర్బా స్కూల్ లో విద్యార్థులకు బ్లాంకెట్స్,బెడ్ షీట్స్ లను పంపిణీచేశారు. ఈకార్యక్రమాలల్లో ఎమ్మెల్యే మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వంలో విద్యపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వానికి విద్యా, వైద్య రంగాలను రెండు కళ్లుగా భావించి అధిక ప్రాధాన్యత ఇస్తున్నట్లు తెలిపారు.గతప్రభుత్వ పదేళ్ల పాలనలో మెస్, డైట్ చార్జీలు పెంచలేదని,ఆఘనత ప్రజాప్రభుత్వానికే దక్కుతుందని అన్నారు.విద్యార్థులు శ్రద్ధగా చదువుకుని భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాక్షించారు. ప్రభుత్వం కల్పిస్తున్న సదుపాయాలను సక్రమంగా సద్వినియోగం చేసుకుని ఉన్నత ఉద్యోగాలుపొందాలని సూచించారు.ప్రభుత్వ సంకల్పానికి అనుగుణంగా విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించాలన్నారు. ఏకాగ్రతతో చదువుకుని ఉన్నతంగా స్థిరపడి తల్లిదండ్రులకు,విద్య నేర్పిన గురువులకు, జిల్లాకు మంచిపేరు తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లాఅడిషనల్ కలెక్టర్,స్పెషల్ ఆఫీసర్ శైలజ,ఎమ్మార్వో విజయలక్ష్మి,ఎంపీడీవో అనిత,చిట్యాల మార్కెట్ చైర్మన్ గుమ్మడి శ్రీదేవి,జిల్లా కాంగ్రెస్ పార్టీప్రధాన కార్యదర్శులు తిప్పిరెడ్డి కృష్ణారెడ్డి,పైనాల రవీందర్,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కోటగిరి సతీష్ గౌడ్, మాజీ జెడ్పిటిసి పులి తిరుపతిరెడ్డి,ఓరం సమ్మయ్య,జిల్లా మండలనాయకులు బంద శ్రీకాంత్,కత్తి సంపత్ గౌడ్,దసారపు సదానందం,తోడేటి కుమార్,మోతె రాజమౌళి, కునుమరుగుల సంపత్, ఏఎంసీ డైరెక్టర్ లింగంపల్లి కిరణ్ రావు, రామారావు,స్వామి రావు,కోయల చిరంజీవి,వంగ నరేష్, గంధం సారయ్య, క్రాంతిగౌడ్,విగ్నేష్,తదితరులు పాలుగోన్నారు.

## శానిటేషన్ నిర్వహణలో ప్రజా భాగస్వామ్యం అవసరం

**– బల్దియా కమిషనర్ డా. అశ్విని తానాజీ వాకడే**

**– 6,49 డివిజన్ లలో తడి పొడి చెత్త నిర్వహణ పై అవగాహన...**

**– సమగ్ర శానిటేషన్ నిర్వహణకు రెండు డివిజన్ లలో మోడల్ శానిటేషన్..**

**వరంగల్ సిటీ, జనవరి 4 (ప్రజాజ్యోతి):**

శానిటేషన్ నిర్వహణలో ప్రజా భాగస్వామ్యం అవసరం అని బల్దియా కమిషనర్ డా. అశ్విని తానాజీ వాకడే అభిప్రాయపడ్డారు. సమగ్ర శానిటేషన్ నిర్వహణలో భాగంగా జీడబ్ల్యూఎంసి తరపున ఎంపిక చేసిన 6వ డివిజన్ కిషన్ పుర, 49వ డివిజన్ పరిధిలోని రెవెన్యూ కాలనీ ప్రాంతాలలో తడి పొడి చెత్త నిర్వహణలో భాగంగా ప్రజలతో ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంలో కమిషనర్ పాల్గొని సానిటేషన్ నిర్వహణ క్రమంలో ప్రజలు అందించాల్సిన సహకారం గురించి తెలియజేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ 66 డివిజన్ లలో సమర్థవంత సానిటేషన్ నిర్వహణ లో భాగంగా వరంగల్, హనుమకొండ ప్రాంతాలలో మోడల్ గా నిర్వహించడానికి పలు డివిజన్లను ఎంపిక చేసి అమలు చేయడం జరుగుతుందని ఎంపిక చేసిన డివిజన్ లలో ప్రయోగాత్మకంగా సమగ్ర సానిటేషన్ విధానాలను అమలు చేయడం జరుగుతుందని తెలిపారు. ఇందుకోసం హన్మకొండ ప్రాంతంలో 6, 49 వ డివిజన్లను ఎంపిక చేసి అమలు చేయనున్నట్లు ఇందుకోసం సంబంధిత డివిజన్ లలోని కాలనీ లలో గల అపార్ట్మెంట్ వాసులు ఎన్జీవోలు విద్యాసంస్థలు సహకరించాలని ఇందుకోసం ఎస్ హెచ్ జీ ల సహకారంతో సానిటేషన్ విధానాల అమలు కోసం బ్యానర్లు వాల్ పోస్టర్లు పాంప్లెట్ ద్వారా చైతన్యం కల్పించడం జరుగుతుందని ఇందుకోసం తడి పొడి చెత్తను ఆయా గృహ యాజమాన్యాలు వేరుగా అందించాల్సి ఉంటుందని ఎంపిక చేసిన డివిజన్లలో వారంలో ప్రతినిత్యం తడి చెత్తను సేకరించి బయో కంపోస్టు యూనిట్లకు పంపించడం రెండుసార్లు మాత్రమే పొడి చెత్తను సేకరించేలా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని తడి చెత్తను ఎరువుగా మార్చడానికి కార్పొరేషన్ తరపున అదనంగా 10 బయో కంపోస్ట్ యూనిట్లను ఏర్పాటు చేయనున్నామని అన్నారు. తడి, పొడిచెత్తను సమర్థవంతంగా నిర్వహించడానికి నగరవాసులు తగు సూచనలు



చేసే ఉపయుక్త సూచనలను స్వీకరించి అమలు చేస్తామని కమిషనర్ అన్నారు. తడి చెత్తను ఎరువుగా మార్చడానికి బయో కంపోస్ట్ యూనిట్లు ఏర్పాటుకు అంబేద్కర్ జంక్షన్ సమీపంలో గల బల్దియా గెస్ట్ హౌస్ ప్రాంతాన్ని పరిశీలించిన కమిషనర్ మాట్లాడుతూ ప్రతిరోజు 10 టన్నుల చెత్తను కాంపోస్టు చేసే విధంగా ప్రణాళికలు సిద్ధం చేయాలని బయో కంపోస్ట్ యూనిట్ల ఏర్పాటుకు పట్టణ ప్రణాళిక సిబ్బందితో కలిసి అవసరమైన భూసేకరణ జరపాలని హన్మకొండలో ఎంపిక చేసిన 2 డివిజన్ లలో సానిటేషన్ అవగాహన కార్యక్రమాలు పూర్తికాగానే చెత్త సేకరణ కార్యాచరణ మొదలుపెట్టాలని ఇందుకు సంబంధించి ఆయా కాలనీ వాసులకు నిర్దేశిత సమయంతో పాటు స్వచ్ఛ ఆటోల సంబాడ రూట్ మ్యాప్ అందజేసి చెత్త సేకరణ పక్కాగా జరపాలని పొడి చెత్తను సేకరించిన అనంతరం రీసైక్లింగ్ ప్రక్రియ కోసం ఐటిసి వారికి అందజేయాలని మిగిలిన వ్యర్థాలను రాంపూర్ లోగల బయో మైనింగ్ యూనిట్ కు తరలించాలని శానిటేషన్ ప్రక్రియలు దశల వారిగా అమలు చేస్తే అనుకున్న ఫలితాలు సాధించవచ్చని కమిషనర్ అన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ ఏనుగుల మానస రాంప్రసాద్, సి ఏం హెచ్ ఓ డాక్టర్ రాజారెడ్డి, హార్టికల్చర్ అధికారులు లక్ష్మారెడ్డి, రమేష్, ఏం హెచ్ ఓ డాక్టర్ రాజేష్, ఈ ఈ మహేందర్, సానిటరీ ఇన్స్పెక్టర్లు అనిల్, సంపత్ రెడ్డి, ఐ టి సి ప్రతినిధి పవన్ తో పాటు స్థానికులు శ్రీహరి, పవన్, అనంత్, సాంబమూర్తి, ప్రసాదరావు, శ్రీకాంతాచార్యులు, తదితరులు పాల్గొన్నారు.

## బాధితులకు అండగా ఎస్.ఆర్.ఆర్ ఫౌండేషన్

**ఎస్.అర్.అర్. అధినేత శ్రీనివాస్ రెడ్డి**

**రాయపర్తి జనవరి 4 ప్రజా జ్యోతి.**

బాధితులకు అండగా ఎల్లప్పుడూ ఎస్.ఆర్.ఆర్ ఫౌండేషన్ అందుబాటులో ఉంటుందని ఫౌండేషన్ అధిపతి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. శనివారం రాయపర్తి మండలంలోని మైలారం గ్రామంలో గాడి పెల్లి సారయ్య ఇటీవల బ్రెయిన్ స్ట్రోక్ కు గురై రోహిణి ఆసుపత్రిలో చికిత్స పొందుతుండగా కుటుంబ సభ్యుల కోరిక మేరకు ఆయన కుటుంబ సభ్యులకు 10వేల రూపాయలు ఆర్థిక సహాయం ఫౌండేషన్ ప్రతినిధుల ద్వారా ఆయన అందించారు. ఈ కార్యక్రమంలో బాధిత కుటుంబ సభ్యులు గాడి పెల్లి రాములు ,గాడి పెల్లి యాకయ్య, చిర్ర దర్గయ్య, గాడి పెల్లి ఆనంద్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.



## రాజేందర్ రెడ్డి కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన మండల కాంగ్రెస్ నాయకులు



**కొడకండ్ల / జనగామ, జనవరి 04 (ప్రజాజ్యోతి) :** విద్య, వైద్యం సామాజిక అంశాలుగా, దశాబ్దాలుగా అనేక సేవా కార్యక్రమాలు చేస్తున్న, నియోజకవర్గ నాయకులు, డాక్టర్ రాజేందర్ రెడ్డి జన్మదినం సందర్భంగా, శనివారం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఇన్చార్జ్ ఝాన్సీ రాజేందర్ రెడ్డి దంపతులను, కొడకండ్ల మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి, శాలువాలతో సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు సురేష్ నాయక్, నియోజకవర్గ యూత్ అధ్యక్షుడు రాజేష్ నాయక్, రామ్ నాయక్, మండల నాయకులు మురారి శెట్టి అంజయ్య, నూనెముంతల సోమనరసయ్య, కుందూరు అమరేందర్ రెడ్డి, పసునూరి మధుసూదన్, పనస శ్రీనివాస్, గుగలోత్ నర్సింహ, కోటగిరి కుమార్, సుమన్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ వసతి గృహ అధికారుల ఫోరం ఏకగ్రీవంగా ఎన్నిక

**ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (ప్రజా జ్యోతి):**
టిఎన్జీఓస్ యూనియన్ ములుగు జిల్లా అధ్యక్షుడు పోలు రాజు అధ్యక్షతన తెలంగాణ హాస్టల్ వెల్ఫేర్ అధికారుల ఫోరం ఎన్నికలు ములుగు టిఎన్జీఓస్ భవన్ లో నిర్వహించడం జరిగింది. ఎన్నికల అధికారిగా జిల్లా కార్యదర్శి మేడి చైతన్య వ్యవహరించారు. ఫోరం అధ్యక్షురాలిగా సరిత, కార్యదర్శిగా జి.ప్రశాంత్ లను శనివారం ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. అసోసియేట్ ప్రెసిడెంట్ గా వి.రంగారావు, కోశాధికారిగా డి.చక్రవర్తి, ఉపాధ్యక్షులు గాజె.శ్రీనివాస్,పి.శ్రీలత,పి. మానస,సహకార్యదర్శులుగా టి.రవి,కుమారస్వామి, ఏ.రేణుక ఆర్గనైజింగ్ సెక్రటరిగా ఇ.ఓదెమ్మ,ఎన్. నాగరాజు పబ్లిసిటీ సెక్రటరీ, ఎం.లక్ష్మి,కల్చరల్ సెక్రెటరీ, ఇ.ప్రతాప్ ఆఫీస్ సెక్రటరీ, ఈసి మెంబర్లుగా ఎల్.రామ దాస్,ఎస్.సడాలు,ఆర్. మనోజ్ కుమార్,ఎం. రామన్నలను ఎన్నుకోవడం జరిగింది.జిల్లా అధ్యక్షుడు పోలురాజు ఎన్నుకోబడిన సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం ఫోరం సభ్యులతో కలిసి ప్రస్తుతం వసతి గృహ అధికారులు ఎదుర్కొంటున్న




సమస్యలపై అడిషనల్ కలెక్టర్(లోకల్ బాడీస్)ఎం.సంపత్ రావు ను కలిసి వినతి పత్రం అందజేయడం జరిగింది. అడిషనల్ కలెక్టర్ సానుకూలంగా స్పందించి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో టిఎన్జీఓస్ యూనియన్ ములుగు జిల్లా వైస్ ప్రెసిడెంట్ కుమార స్వామి,ఆర్గనైజింగ్ సెక్రటరీ పి.శ్రీవాణి తదితరులు పాల్గొన్నారు.

# బెల్ట్ షాప్ లను నియంత్రించాలి

**తొర్రూరు, జనవరి 4 ( ప్రజా జ్యోతి )**



తొర్రూరు డివిజన్ వ్యాప్తంగాపుట్టగొడుగుల్లా పుట్టుకొచ్చిన బెల్ట్ షాప్ లను నియంత్రించాలని సిపిఐ (ఎంఎల్ )మాస్ లైన్ ప్రజాపంద జిల్లా సహాయ కార్యదర్శి కొత్తపల్లి రవి అన్నారు. తొర్రూరు ఎక్సైజ్ ఇన్చార్జి సిఐ ప్రవీణ్ కు శనివారం తొర్రూర్ లో వినతిపత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బెల్ట్ షాపుల పేరుతో గ్రామాలలో విచ్చలవిడిగా మద్యం అమ్మకాలు చేస్తూ కుటుంబాలను ఆర్థికంగా దివాలా దీవిస్తున్నారని అన్నారు. యువతరం తమ బాధ్యతను మరిచి తాగుబోతులుగా జులాయిలుగా నేరగాల్లుగా మారటానికి విచ్చలవిడి మద్యం లభ్యమవటమే కారణమని అన్నారు. బెల్ట్ షాపుల్లో అధిక ధరకు మధ్యాహ్నం విక్రయిస్తూ ఎమ్మార్పీ రేట్లు కంటే ఎక్కువ గా అమ్మకాలు జరుపుతుంటే ఎక్సైజ్ అధికారులు స్పందించడం లేదని ఆరోపించారు. అనేక బెల్ట్ షాపులలో కల్తీ మద్యం వస్తుందని అది సేవించిన వారి ఆరోగ్యాలు తొందరగా దెబ్బతింటున్నాయని ఆవేదన తో అన్నారు. బెల్ట్ షాపుల యజమానులు ఇష్టానుసారంగా వ్యవహరిస్తూ ఉంటే ఎక్సైజ్ శాఖ అధికారులు కఠినంగా వ్యవహరించాలని రవి డిమాండ్ చేశారు. గ్రామాలలో బెల్ట్ షాపులు మూసివేయకపోతే ఉద్యమాన్ని తీవ్రతను చేస్తామని ఆయన హెచ్చరించారు. సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ ప్రజా పందా తొర్రూరు డివిజన్ కార్యదర్శి ముంజంపల్లి వీరన్న మాట్లాడుతూ వైన్ షాపుల యజమానులు బెల్ట్ షాపుల నిర్వాహకులు బెదిరింపులకు పాల్పడుతూ ఆరోపించారు. గ్రామాలలో ఏరులై పారుతున్న గుడుంబాను నియంత్రించాలని ఆయన కోరారు. ఎక్సైజ్ ఇన్చార్జి సీఐ ప్రవీణ్ సానుకూలంగా స్పందించి తగు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ తొర్రూరు డివిజన్ నాయకులు ఊడుగుల రాములు ,చింతా నవీన్ ,బాలు, రవీందర్, రాజు వెంకన్న ,శ్రీను, యాకయ్య తదితరులు పాల్గొన్నారు.

## చిన్నమదూరు పాఠశాలకు రూ.1 లక్ష విరాళం

**దేవరుప్పుల జనవరి 4, (ప్రజాజ్యోతి):-**
దేవరుప్పుల మండలం చిన్నమదూరు గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలకు హనుమాండ్ల రాజేందర్ రెడ్డి రూ.1 లక్ష విరాళం శనివారం అందించారు. హనుమా%శీ%డ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి ట్రస్ట్ ద్వారా ఈ విరాళాన్ని అందించారు. విరాళాన్ని పాఠశాలలో టాయిలెట్స్ నిర్మాణం కొరకు వినియోగించుకోవాలన్నారు. కాగా వారి జన్మదినం సందర్భంగా పాఠశాలకు ఆర్థిక సహాయాన్ని అందించినట్లు వారు తెలిపారు. ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, ఎంఈఓ, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.





## బాదిత కుటుంబాన్ని పరామర్శించిన మాజీ మంత్రి దయాకర్ రావు

**కొడకండ్ల / జనగామ, జనవరి 04 (ప్రజాజ్యోతి) :** మండలంలోని మొ%శీ%డ్రాయి గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా నాయకుడు మల్లెబోయిన క్రాంతి తాత, సత్యయ్య ఇటీవల మృతిచెందగా వారి కుటుంబాన్ని శనివారం మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు పరామర్శించి వారి కుటుంబానికి అన్నివిధాలుగా అండగా ఉంటామని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల రైతుబంధు అధ్యక్షుడు దికొండ వెంకటేశ్వర్ రావు, మాజీ ఎంపీపీ జ్యోతి, పాలకుర్తి నియోజకవర్గం సోషల్ మీడియా కో-ఆర్డినేటర్ దేశగాని సతీష్ గౌడ్, మండల నాయకులు బాకీ ప్రేమాకుమార్, ఎఫ్ఎస్ సిఎస్ డైరెక్టర్ డి తుకారాం గ్రామా పార్టీ అధక్షడు బొబ్బిలి కనకయ్య, నాయకులు యాదగిరి, సోమయ్య, శ్యాం, పర్వయ్య, ధృవకరు, శ్రీను, మొగులయ్య, వెంకన్న, ఎల్లయ్య, మధు, యాకన్న,తదితరులు పాల్గొన్నారు.

## సోషల్ టాలెంట్ టెస్ట్ లో రాష్ట్ర స్థాయికి ఎంపికైన కొడకండ్ల టీజీఆర్ఎస్ గురుకుల విద్యార్థినిలు





**కొడకండ్ల / జనగామ, జనవరి 04 (ప్రజాజ్యోతి) :** జనగామ జిల్లాలో సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయుల ఫోరం వారు ఏకశిల విద్యా కళాశాలలో శనివారం నిర్వహించిన జిల్లా స్థాయి సోషల్ టాలెంట్ టెస్ట్ లో కొడకండ్ల తెలంగాణ గురుకుల పాఠశాలకు చెందిన విద్యార్థినిలు జి. కీర్తి ప్రియ ద్వితీయ స్థానము, పి. వైష్ణవి తృతీయ స్థానము పొందినట్లు పాఠశాల ప్రిన్సిపల్ తమ్మి దిలీప్ కుమార్ తెలిపారు. ఈనెల 20న నిర్వహించే రాష్ట్ర స్థాయి సోషల్ టాలెంట్ టెస్ట్ లో పాల్గొంటారని ప్రిన్సిపల్ ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థినీలను ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు అభినందించారు.

## డైరీ ఆవిష్కరణ కార్యక్రమానికి తరలివెల్లిన విద్యుత్ కార్మికులు

**మొగులపల్లి జనవరి 4 ప్రజా జ్యోతి:** శనివారం జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలో నిర్వహించిన ఎన్ టి యు సి 327-2025 క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమానికి ఐ ఎన్ టి యు సి జిల్లా నాయకులు మచ్చ సత్యం ఆధ్వర్యంలో విద్యుత్ కార్మికులు అధిక సంఖ్యలో తరలివెళ్ళారు. ఈ కార్యక్రమానికి తరలివెల్లిన వారిలో ఐ ఎన్ టి యు సి నాయకులు విష్ణు జంగా శ్రీనివాస్ కొండేటి సుధాకర్ మోత్కూరి రాములు తిప్పరపు రాజు వీణవంక ప్రసాద్ వీణవంక నవీన్ రమేష్ శంకర్ తదితరులు తరలివెళ్లారు.



# ఎస్సీ/ఎస్టీ రిజర్వేషన్ వర్గీకరణ సదస్సును విజయవంతం చేయండి





**– పిలుపునిచ్చిన తుడుందెబ్బ నాయకులు**

**ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (ప్రజా జ్యోతి):**

ములుగు జిల్లా కేంద్రంలోని గ్రామ పంచాయతీ సెమినార్ హాల్ లో ఆదివాసీ హక్కుల పోరాట సమితి తుడుం దెబ్బ ములుగు జిల్లా స్థాయి సమావేశం జిల్లా ప్రధాన కార్యదర్శి చందా మహేష్ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకుడు పుట్ట రవి మాదిగ,తుడుందెబ్బ రాష్ట్ర కార్యదర్శి చింత కృష్ణ హాజరై మాట్లాడారు.దేశం లోని వివిధ రాష్ట్రాలలో దళిత గిరిజనుల సంక్షేమం అభివృద్ధి,విద్య,ఉద్యోగ, రాజకీయ రంగాలలో అభివృద్ధి సాధించాలని సుప్రీంకోర్టు ఎస్సీ/ఎస్టీ రిజర్వేషన్ వర్గీకరణ జడ్జిమెంట్ ఇవ్వడం జరిగిందని,దీనికి సానుకూలంగా ప్రభుత్వాలు ఉన్నప్పటికీ నేటికీ కూడా కార్యచరణ రూపుదాల్చ లేదు.ప్రభుత్వాలు నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరిస్తున్నాయి. అందుకే రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ఆదివాసీ ప్రజా సంఘాలు,విద్యార్థులు ఎస్సీ/ఎస్టీ రిజర్వేషన్ వర్గీకరణ కొరకు పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. వర్గీకరణ జరిగినప్పుడే ఎస్సీ/ఎస్టీలలో ఉన్న నిమ్న జాతులకు రిజర్వేషన్ ఫలాలు అంది అభివృద్ధిలో ముందుంటారని అన్నారు. మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో ఆదివాసీ హక్కుల పోరాట సమితి తుడుం దెబ్బ ఆధ్వర్యంలో 8జనవరి 2025న జరుగు వర్గీకరణ సదస్సు మంద కృష్ణ మాదిగ ఉద్యమానికి సంపూర్ణ మద్దతుతో సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశానికి ఆదివాసీ ప్రజలు,ఆదివాసీ ప్రజా సంఘాలు,ఆదివాసీ మహిళా సంఘం,ఆదివాసీ విద్యార్థి సంఘం,మేధావులు తదితరులు హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో తుడుందెబ్బ జిల్లా అధ్యక్షుడు వట్టం జనార్ధన్,ఆదివాసీ నాయక పోడ్ దెబ్బ ములుగు జిల్లా ఇంచార్జి గుర్రం రామన్న నాయక పోడ్,ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకులు దళిత రత్న నెమలి నర్సయ్య మాదిగ,ములుగు జిల్లా సాధన సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు ముంజాల భిక్షపతి గౌడ్,నాయకపోడ్ దెబ్బ విద్యార్థివిభాగం రాష్ట్ర కోఆర్డినేటర్ ఇండ్లసమ్మయ్య నాయకపోడ్ నియోజకవర్గ ఇంచార్జి ఏర్ని ధనుంజయ, తుడుందెబ్బ జిల్లాకార్యదర్శి వజ్జ రాజు,ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకుడు ఇరుగు పైడి,పోడ్ దెబ్బ, వాజేడు,వెంకటాపురం మండల అధ్యక్షులు బానారి సమ్మయ్య నాయక పోడ్, తుడుందెబ్బ ములుగు మండల నాయకులు కల్తీ రంజిత్,వాసం రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ వర్గీకరణ కొరకు ఫిబ్రవరి 7న చలో హైదరాబాద్

**– వేల గొంతులు లక్ష డప్పుల ప్రదర్శన**

**– ఎంఎస్పి జిల్లా నాయకుడు మడిపల్లి శ్యామ్ మాదిగ**

**వాజేడు, జనవరి 04, ప్రజాజ్యోతి:** ఎస్సీ వర్గీకరణ కొరకు వేల గొంతులు లక్ష డప్పులతో ఫిబ్రవరి 7న హైదరాబాద్ వేదికగా జరగబోయే కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి వాజేడు మండల కేంద్రంలో మండల ఎమ్మార్పీఎస్, ఎంఎస్పి అధ్యక్షులు చెన్నం స్వామి మాదిగ, పేట సమ్మాలు మాదిగ అధ్యక్షతన శనివారం ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎంఎస్పి ములుగు జిల్లా నాయకుడు మడిపల్లి శ్యామ్ మాదిగ హాజరై మాట్లాడుతూ వాజేడు మండలం నుండి ఎమ్మార్పీఎస్, ఎంఎస్పి సీనియర్ నాయకులు, అనుబంధ సంఘాల అధ్యక్ష, కార్యదర్శులు, అభిమానులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో డప్పు చప్పుల్ల కళాకారుల బృందంతో హైదరాబాద్ రావాలని తెలిపారు. అనంతరం చెన్నం స్వామి మాదిగ మాట్లాడుతూ మాదిగ సంఘాల ఆధ్వర్యంలో జనవరి 8వ తేదీ బుధవారం రోజున వాజేడు మండలకేంద్రంలో డప్పు చప్పుళ్ల కళాకారుల బృందంతో ప్రదర్శన ఉంటుందని, మాదిగ సంఘాల నాయకులు, అభిమానులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు. ఈ సమావేశంలో ఎంఎస్పి ములుగు జిల్లా అధికార ప్రతినిధి గజ్జల ప్రసాద్ మాదిగ, వాజేడు, వెంకటాపురం మండలాల ఇన్చార్జ్ వావిలాల స్వామి మాదిగ, వావిలాల సాంబశివరావు మాదిగ, వాజేడు మండల ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకుడు తిప్పనపల్లి రాజు మాదిగ, ఉపాధ్యక్షుడు లేగల రవి మాదిగ, ప్రధాన కార్యదర్శి చిట్యాల రాకేష్ మాదిగ, కోశాధికారి కీసరి రాజు మాదిగ, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకుడు బల్సుపాటి శ్యామ్ మాదిగ, తదితరులు పాల్గొన్నారు.



# దళిత బంధు ఆత్మగౌరవ సభను విజయవంతం చేయండి

**– రెండోవ విడత లబ్ధిదారులకు రాష్ట్ర నాయకుడు సంజీవ పిలుపు**

**వాజేడు, జనవరి 04, ప్రజాజ్యోతి:**

ములుగు జిల్లా కేంద్రంలోని డిఎల్ఆర్ గార్డెన్ ఫంక్షన్ హాల్ లో రెండోవ విడత దళిత బంధు లబ్ధిదారులకు జనవరి 6వ తేదీ సోమవారం రోజున జరిగే ఆత్మగౌరవ సభను విజయవంతం చేయాలని దళిత బంధు సాధన సమితి రాష్ట్ర నాయకుడు దర్శనాల సంజీవ, జిల్లా నాయకుడు దేపాక శ్రీరామ్ లు లబ్ధిదారులకు పిలుపునిచ్చారు. రాష్ట్ర దళిత బంధు సాధన సమితి అధ్యక్షుడు కోగిల మహేష్ ఆదేశాల మేరకు ములుగు జిల్లా వాజేడు మండలంలో వాజేడు మండల దళిత బంధు లబ్ధిదారుల అధ్యక్షుడు లేగల రవి, ఉపాధ్యక్షుడు కర్నె ఓంకార్ ఆధ్వర్యంలో శనివారం ఏర్పాటుచేసిన సమావేశంలో ఆత్మగౌరవ సభ పోస్టర్ ను లబ్ధిదారులతో కలిసి వారు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా దర్శనాల సంజీవ మాట్లాడుతూ జనవరి 6వ తేదీన జరిగే సభను ప్రతి లబ్ధిదారుడు హాజరై విజయవంతం చేయాలని కోరారు. అలాగే సంవత్సర కాలంగా అనేక ఉద్యమాల ద్వారా ప్రభుత్వానికి దళిత బంధు ఉద్యమాన్ని చూపించామని, త్వరలోనే అందరి సహకారంతో దళిత బంధు నిధులను సాధించుకుందామని, ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే క్యాబినెట్ మీటింగ్ లో దళిత బంధు నిధులను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. త్వరలోనే అన్ని రాజకీయ పార్టీలను, ప్రజాసంఘాలను కలుపుకొని ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని, స్థానిక ఎమ్మెల్యే మంత్రి సీతక్క దయచేసి జిల్లా కలెక్టర్ ఎకౌంట్ లో ఉన్న ప్రభుత్వ డబ్బులను లబ్ధిదారుల ఖాతాలలో జమ చేసే విధంగా చొరవ తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో దళిత బందు వాజేడు మండల సీనియర్ నాయకులు భగుతు మల్లయ్య, చెన్నూరి వినోద్, కీసరి రాజు, చిట్యాల రాకేష్, జనగం లక్ష్మణరావు, సోమిడి రవి, గుగ్గిళ్ళ భూషణం, తదితరులు పాల్గొన్నారు.



# వణికిస్తున్న చలి

మొదటి పేజీ తరువాయి

దీనికి తోడు మంచు కమ్ముకుంటుంది. దీంతో రాకపోకలకు ఇబ్బందిగా మారింది. దగ్గరికి వచ్చేంతవరకు వాహనాలు కనిపించని పరిస్థితి నెలకొంది. ప్రధాన రహదారులపై వాహనాలపై ప్రయాణించాలంటే వాహన చోదకులు భయాందోళనకు గురవుతున్నారు. రాత్రి వేళల్లో ఉష్ణోగ్రతలు పడిపోతున్నాయి. పగటిపూట సాధారణ ఉష్ణోగ్రతలు నమోదు అవుతున్నాయి. ఈ క్రమంలో చలి పెరిగి ప్రజల రాకపోకలకు ఇబ్బంది కలుగుతుంది. చలికి, మంచుకు వాహనాలను నడపలేని పరిస్థితి నెలకొంది. చాలా ప్రాంతాల్లో కనిష్ట ఉష్ణోగ్రతలు సాధారణం కంటే రెండు నుంచి ఐదు డిగ్రీ ల సెల్సియస్ వరకు తక్కువగా నమోదవుతున్నాయి. అల్పపీడన ప్రభావము తొలగిపోవడంతో చలి పెరిగిందని వాతావరణ శాఖ అధికారులు అంటున్నారు. మంచు కారణంగా వాహన చోదకులు లైట్లు వేసుకొని డ్రైవింగ్ చేసుకుంటూ వెళ్తున్నారు. మంచు ప్రభావము తొలిగేంతవరకు వాహనాల లైట్లు వేసి డ్రైవింగ్ చేయక తప్పడం లేదు. జాతీయ రహదారిపై ప్రయాణము ఆందోళన కలిగిస్తుంది. జాతీయ రహదారిపై పెద్ద సంఖ్యలో వాహనాలు ప్రయాణిస్తుంటాయి. ఎంత మాత్రం జాగ్రత్తగా వాహనాలను నడిపితే ప్రమాదాలకు గురయ్యే అవకాశం ఉంటుంది. ఇది ఇలా ఉండగా చలి తీవ్రత పెరిగిన కారణంగా చలి మంటలు వేసుకుంటున్నారు. విద్యుత్ వినియోగం కూడా తగ్గింది. రాత్రి వేళల్లో ఫ్యాన్లు వేసుకోవడం లేదు. కూలర్లు, ఏసీలకు గిరాకీ తగ్గింది. చలి తీవ్రతతో వాటిని పక్కకు పడేవేశారు. పూరి గుడిసెల్లో, రేకుల ఇళ్లల్లో నివసిస్తున్న వారు చలికి తట్టుకోలేకపోతున్నారు. రెండు మూడు దుప్పట్లు కప్పుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. షట్టర్లు, మంకీ క్యాప్ లకు డిమాండ్ పెరిగింది. ప్రతి ఒక్కరూ వాటిని ధరించక తప్పడం లేదు. ముఖ్యంగా వృద్ధులు, చిన్నారులు చలి తీవ్రతను తట్టుకునేందుకు అత్యంత జాగ్రత్తలు తీసుకుంటున్నారు. గజ గజ వనికిస్తున్న చలికి వృద్ధులు ఇబ్బందులు పడుతున్నారు. చిన్న పిల్లలతో సమానంగా వృద్ధులను చూసుకోవాల్సిన పరిస్థితి నెలకొంది. ఈ జనవరిలో చలి తీవ్రంగానే ఉంటుంది. మరో రెండు రోజులపాటు ప్రజలు జాగ్రత్తలు తీసుకోక తప్పదు. అంతేకాకుండా జలుబు, దగ్గు, జ్వరాల బారిన పడుతున్నారు. ఒక్కసారిగా వాతావరణం లో మార్పు రావడంతో జలుబు జ్వరం వస్తున్నాయి. దీంతో జాగ్రత్తలు తీసుకుంటున్నారు. రానున్న మూడు రోజులు చలి ప్రభావము ఎక్కువగా ఉంటుందని వాతావరణ శాఖ అధికారులు పేర్కొంటున్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఇదే పరిస్థితి ఉంటుందని స్పష్టం చేశారు. ఈశాన్య ప్రాంతాల నుంచి రాష్ట్ర వైపు శీతల గాలులు వేస్తుండడంతో చలి తీవ్రత పెరుగుతుందని వాతావరణ శాఖ అంచనా వేసింది. అందుకు అనుగుణంగానే మరో మూడు రోజులు చలి తీవ్రంగా ఉంటుందని సూచించింది. ప్రజలు మరింత జాగ్రత్తలు తీసుకోవాలి. హెల్మెట్స్, కళ్ళ అద్దాలు పెట్టుకొని ద్విచక్ర వాహనాలను నడపటం మంచు పడుతున్న సమయంలో ప్రమాదాలకు గురయ్యే పరిస్థితులు నెలకొంటున్నాయి. హెల్మెట్ , అద్దాలపై మంచు చుక్కలు పడడంతో రహదారి కనిపించక ఎదురుగా వచ్చే వాహనాలను ది కొట్టుకునే పరిస్థితి నెలకొంది. ఏది ఏమైనప్పటికీ చలి మంచు తీవ్ర ప్రభావాన్ని చూపుతున్న నేపథ్యంలో ప్రజలు జాగ్రత్త వహించక తప్పదు.

